# బాలల హక్కులను తెలిసి ఉండాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం సమాజంలో జరుగు తున్నటువంటి పరిణామాల దృష్ట్యా బాలల హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని (సి డబ్ల్యుసి) చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సమీర్ ఉల్ల ఖాన్ అన్నారు. 76వ రాజ్యాంగ ది నోత్సవ సందర్భంగా ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో బుధవా రం ప్రభుత్వ జూనియర్ బాలి కల కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా సిడబ్ల్యుసి కమిటీ స భ్యుడు సమీర్ ఉల్ల ఖాన్, డిసి పిఓ రాజేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ సూరజ్ సింగ్ హాజర య్యారు. ముందుగా డాక్టర్ బా బాసాహెబ్ అంబేద్కర్ చిత్ర ప టానికి పూలమాలలు వేసి ని వాళులు అర్పించారు. ఈ సం దర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సమీర్ ఉల్ల ఖాన్ మాట్లాడుతూ మీ హక్కులను మీరు తెలుసుకున్నప్పుడే మీ హక్కుల కాపాడ్డానికి పనిచే స్తున్న వాళ్లు ఎవరు తెలుసుకో వాలన్నారు. పిల్లల హక్కులు , వాటి విధి విధానాల తో పాటు పనిచేసే విధానం గురించి క్లు ప్తంగా వివరించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 27 -11-2025 | పేజీలు: 16

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి బుద్ధి చెబుతాం

- బిసిలకు కాంగ్రెస్ నమ్మక ద్రో హం చేసింది
- అందరూ పార్టీ సర్పంచ్ లు గెలవాలి
- అయ్యప్ప స్వామిని దర్శించు కోని ప్రార్థించా
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



# రౌడీలపై ఉక్కు పాదం

- అర్ధరాత్రి ఆకస్మికంగా రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల ను పరిశీ లించిన జిల్లా ఎస్పీ
- ప్రవర్తన మార్చుకొని సత్ప్రవ ర్తనతో మెలగాలని సూచన
- చట్ట వ్యతిరేక కార్యకలాపాల కు పాల్పడితే చర్యలు
- పట్టణంలోని మహాలక్ష్మి వాడ, ఎస్సీ కాలనీ, శాంతి నగర్ లలో ఉన్న రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట ర్లను ఆకస్మిక తనిఖీ
- అర్ధరాత్రి 11 నుండి 1 వరకు స్పెషల్ ఆపరేషన్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



3లో

మంచిర్యాల జిల్లాలో రసవత్తరంగా జరుగనున్న

# గ్రామ పంచాయతీ ఎన్నికలు

- మూడు విడతలుగా జరుగనున్న ఎన్నికలు
- జిల్లాలో హోరెత్తుతున్న "బిసి " రిజర్వేషన్ ల నినాదం
- రాజకీయపార్టీల గుండెల్లో గుబులు



3లో



## పంచాయతీ ఎన్నికలను ప్రశాంతం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతం

- జిల్లాలో 3 దశలలో ఎన్నికలు
- ఎన్నికల నిబంధనలపై అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సూచనలు
- ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖతో సమన్వయం పెంచి తగిన భద్రతా చర్యలు
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించడంలో ఎలాంటి రాజీ ఉండదు
- ఉల్లంఘనలు గమనించిన వెంటనే చర్యలు
- కలెక్టర్ అభిలాష అభినవ్

8లో

# పౌరులందరూ భారత రాజ్యాంగాన్ని కంఠస్థం చేయాలి

మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పౌరులందరూ భారత రాజ్యాంగాన్ని కంఠస్థం చేయాలని బిఎస్పి పార్టీ జోనల్ కోర్డినేటర్ కాదాసి రవీందర్, మంచిర్యాల బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లు అన్నారు . భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రం ఎసిసి వద్ద గల బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల అలంకరించి, మిఠాయిలు పంపిణీ చేశారు . అనంతరం నాయకులు మాట్లాడుతూ, 1949 నవంబర్ 26న భారత పార్లమెంట్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, ఊపిరి పోసుకున్న నాటినుండి తుది శ్వాస విడిచే నాటి వరకు భారత రాజ్యాంగం పౌరులకు రక్షణ కవచం అని కొనియాడారు. దేశ రాష్ట్ర ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి దాగం శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి నాగుల కిరణ్ బాబు, జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మంచిర్యాల పట్టణ నాయకులు మడిపెల్లి రాములు, మైస కుమార్ స్వామి, దుర్గం విజయ్, ఎల్కపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

కొమరం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 26 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్రంలోదసర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముది ని అన్నారు హైదరాబాద్ లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి అడిషనల్ కమిషనర్ మంద మకరందు, పంచాయితీ రాజ్ కమిషనర్ సృజన, అదనపు డి జి పి లు మహేష్ భగవత్, డి ఎస్ చౌహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎస్. పి.లు, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్. పి.లతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తీసుకోవలసిన చర్యలు, ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను 3 విడతలుగా చేపట్టడం జరుగుతుందని, మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ఈనెల 27 నుండి ఫారం 1 నోటీసు జారీ చేసి ఉదయం పదిన్నర గంటలకు నామ పత్రాలను స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ టీం, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ టీం లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు పరచాలని, ఎం సి కమిటీ మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్. పి. నితికా పంత్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమురం భీం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలకు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో లింగాపూర్, సిర్పూర్ - యు జైనూర్, కెరమెరి, వాంకిడి మండలాలలోని 114 సర్పంచ్ స్థానాలు, వార్డుల స్థానాలకు ఈ నెల 27న ఫారం 1 నోటీసు ప్రకటించి 27 కేంద్రాలలో నామినేషన్లు స్వీకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్టేజ్ 1, 2 రిటర్నింగ్ అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసామని, ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు.




# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దార్శనికత భారత రాజ్యాంగానికి పునాది

మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దార్శనికత భారత రాజ్యాంగానికి పునాది అయిందని, నేటి భారత యువత న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలను కాపాడే దిశగా ముందుకు సాగాలని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లా కాలేజీలో "సమకాలీన భారతదేశంలో రాజ్యాంగవాదం %-% న్యాయం , సమానత్వాన్ని నిలబెట్టడం" అనే అంశంపై స్మారక ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భవిష్యత్ న్యాయవాదులు సామాజిక న్యాయం మరియు ప్రజాస్వామ్యం పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆయన విద్యార్థులను ఎం పి ఈ సందర్భంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు ముఖ్య వక్తగా పాల్గొని రాజ్యాంగం, న్యాయం, సమానత్వం వంటి అంశాలపై లోతైన ఉపన్యాసం ఇచ్చారు. ఆయన ప్రాసంగం అత్యంత ప్రేరణాత్మకంగా, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉందని ఎంపీ వంశీ కృష్ణ తెలిపారు. "ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు నుంచి చాలా విషయాలు నేర్చుకున్నమని, ఇది ఒక గొప్ప నేర్చుకున్న అనుభవమని ఎంపీ తెలిపారు .ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, న్యాయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయాలి

అంబేద్కర్ విగ్రహానికి వినతి

మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన అంశాల హామీలను అమలు చేయడం లో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు . ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన అంశాల పరకారం మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్ట బద్ధమైన హోదాతో మహాత్మా జ్యోతి బాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెంటేనేన్స్ కాంట్రాక్టు లలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లను కలిపించాలన్నారు . బీసీ కార్పొరేషన్ ఫెడరేషన్ కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికల నిర్వహణ, 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలని, అన్నీ జిల్లా కేంద్రాలలో 50 కోట్లతో కన్వెన్షన్ హాల్ స్టడీ సర్కిల్ లైబ్రరీ లతో కూడిన ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలని నిర్మించాలని , జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, 5 సంవత్సరాలలో బీసీ ల సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్న హామీ ని నిలబెట్టుకోవాలని, విద్యార్థుల ఉన్నత విద్యకు ఎలాంటి పూచికత్తు లేని 10 లక్షల ఆర్థిక సహాయం చేయాలని అన్నారు .అధికారం చేపట్టి 2 సంవత్సరాల కాలం అవుతున్న ఏ ఒక్క డిమాండ్ పరిష్కరించిన పాపాన పోలేదని , ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టో ని అమలు చేయాలని , లేని పక్షం లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శాఖపురి భీంసేన్ వేముల కిరణ్ అంకం సతీష్ చంద్రగిరి చంద్రమౌళి చెలిమల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ రాష్ట్రాల వస్త్రధారణని ప్రదర్శించి భారత దేశ ఐక్యత, గొప్పతనాన్ని చాటిన విద్యార్థులు

శ్రీ చైతన్య పాఠశాలలో సామాజిక వారోత్సవాలు

మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల పట్టణం లోని లక్ష్మీనగర్‌లో గల శ్రీ చైతన్య పాఠశాలలో సామాజిక వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు . సామాజిక వారోత్సవాలలో భాగంగా ప్రాథమిక తరగతి విద్యార్థులు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఇద్దరేసి చిన్నారులు కలిపి ఒక జంటగా మన దేశంలో ఉన్న అన్నీ రాష్ట్రాల వస్త్రధారణని ప్రదర్శించి భారత దేశ ఐక్యతను అలాగే గొప్పతనాన్ని చాటారు. మంచిర్యాల ప్రజలకు రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి విద్యార్థులు నినాదాలతో ర్యాలీని నిర్వహించి పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అయాబ్ సందేశం ఇస్తూ, గణితం, సైన్స్ మాత్రమే కాకుండా విద్యార్థుల మనస్సును సామాజిక సేవల వైపు మళ్లించడానికి సోషల్ సబ్జెక్టు కూడా చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎమ్ అరవింద్ రెడ్డి, ప్రాథమిక సమన్వయకర్త జయశ్రీ,ఇంచార్జ్ అనగమాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మంచిర్యాల జిల్లాలో రసవత్తరంగా జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు

**మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** గ్రామ పంచాయతీ ఎన్నికలు మంచిర్యాల జిల్లాలో రసవత్తరంగా జరుగనున్నాయి . మూడు విడతలుగా జరుగనున్న ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు తమ అదృష్టం కోసం ప్రయత్నాలు ప్రారంభించారు . అయితే జిల్లాలో హోరెత్తుతున్న "బిసి " రిజర్వేషన్ ల నినాదం జిల్లాల్లో ఉన్న అన్ని రాజకీయపార్టీల గుండెల్లో గుబులు రేపుతోంది .తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి పల్లె ప్రాంతాల్లో రాజకీయాలు వేడెక్కేలా ఎన్నికల శంఖారావం పూరించింది. "పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు" అని ఒక మహానుభావుడు చెప్పినట్లుగా ప్రతి పల్లెకు సర్పంచు అనే పదవితో నాయకుడు వార్డు మెంబర్లు ప్రజల సమస్యపై వారధిగా నిలబడడం రాజ్యాంగం కల్పించిన హక్కు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలైన బిజెపి టిఆర్ఎస్, సిపిఐ సిపిఎం కమ్యూనిస్టు పార్టీలు పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. రాజకీయ పార్టీ గుర్తు లేకుండా కేవలం సపోర్ట్ చేస్తూ పరోక్షంగా తమ పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు సన్నద్ధం అవుతున్నాయి. రాష్ట్రంలో మూడు విడుదలగా జరిగే ఈ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి నేటి నుంచి మొదటి ఫేస్ నామినేషన్లను స్వీకరించనున్నారు. అదేవిధంగా రెండవ పేజ్ నామినేషన్ ఈనెల 30 నుంఢి , మూడవ విడత నామినేషన్ డిసెంబర్ 3 నుంచి స్వీకరించనున్నారు. డిసెంబర్ 11న తొలి విడత ఎన్నికలు, 14న రెండో విడత ఎన్నికలు, 17న మూడో విడత ఎన్నికల నిర్వహిస్తామని ఎన్నికల సంఘం తన నోటిఫికేషన్ లో స్పష్టం చేసింది. పంచాయతీ ఎన్నికలను మంచిర్యాల జిల్లాలో కూడా మూడు విడతలుగా ఎన్నికలను నిర్వహించనున్నారు. జిల్లాలో 16 మండలాలలో సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో దండేపల్లి మండలం తో పాటు హాజీపూర్, జన్నారం ,లక్షెట్టిపేట మండలాల్లో మొత్తం 90 సర్పంచు , 816 వార్డ్ మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక రెండో విడతలో బెల్లంపల్లి మండలం తో పాటు భీమిని, కన్నెపల్లి, కాజీపేట, నెన్నెల తాండూర్, వేమనపల్లి మండలాల్లో 114 సర్పంచ్,996 వార్డ్ మెంబర్ కు ఎన్నికలను నిర్వహించనున్నారు . ఇక మూడో విడతలో భీమారం మండలం తో పాటు చెన్నూరు , జైపూర్, కోటపల్లి, మందమర్రి , మండలాల్లో 102 మంది సర్పంచ్, 868 మంది వార్డ్ మెంబర్లకు ఎలక్షన్ లను నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ అదేవిధంగా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మంచిర్యాల జిల్లా మొత్తం గా చూస్తే మొత్తం 16 మండలాల గాను 36 సర్పంచ్, 2680 వార్డు సభ్యులకు ఎలక్షన్లలో నిర్వహిస్తారు. మంచిర్యాల జిల్లాలో రాజకీయ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. శాసనసభ ఎన్నికలు అయినా, పార్లమెంటు ఎన్నికలైనా, జిల్లా పరిషత్ ఎన్నికలైనా, ఎంపీటీసీ, జడ్పీటిసి, ఎన్నికలైన, మున్సిపల్ చైర్మన్ ఎన్నికలైనా అదేవిధంగా ప్రస్తుతం జరగబోతున్న సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలైనా రసవత్తరంగా సాగుతాయి. ఎందుకంటే జిల్లాలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ప్రతి ఎన్నికను సవాలుగా తీసుకొని, ప్రతిష్టాత్మకంగా భావిస్తూ తాము నిలబెట్టిన అభ్యర్థి గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో మిగతా ఎన్నికలకు భిన్నంగా రాజకీయ పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి కాబట్టి గెలిచిన అభ్యర్థులు సర్పంచులైన వార్డ్ మెంబర్లు అయినా అవకాశం చూసుకుని జంపింగ్ జపాంగ్ లాగా తమకు ఆర్థికంగా పనులు, తమ స్వంత పనులు చేసి పెట్టే రాజకీయ పార్టీలోకి మారుతుంటారు.

# వంట గ్యాస్ కొరతతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు తప్పని తిప్పలు

**గ్యాస్ సిలిండర్ల కొరత రోజులు గడవడంతో సామాన్యుల గుండెలు గుబేలు**

**ఆసిఫాబాద్,నవంబర్26 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ల కొరత సామాన్యులను పట్టి పీడిస్తుంది.రోజుల తరబడి సామాన్య వినియోగదారులు వంట గ్యాస్ కోసం కాళి మొద్దును పట్టుకచ్చి అదే కాళి మొద్దుతో నిరాశతో వెనుదిరిగి పోతున్నారు. అయ్యో గ్యాస్ లేదట ఏమైందో తెలియదటా ఎప్పుడు వస్తాయో కూడా సిబ్బందికి తెలియడం లేదంటూ సిబ్బంది పొంతనలేని సమాధానాలు సామాన్య వినియోగదారులను భయభ్రాంతులకు గురి చేస్తోంది.. అయ్యో ఇక గ్యాస్ సిలిండర్ మొద్దు రాదేమని కొందరు బెంగాపడి పోతున్నారు. అసలే చలి తీవ్రత ఎక్కువగా ఉందని సగానికి సగం ఉన్న కట్టెలు చలిమంటకు అవుతున్నాయని, ఇక అవే కట్టెలు వంటావార్పుకి ఎక్కడ నుంచి తేవాలని అయోమయంలో పడిపోతున్నారు. ఈ వంటగ్యాస్ కొరత గురించి సామాన్య వినియోగదారుల గోషా ఎంతరాసిన తక్కువే ఎంత చెప్పిన ఎక్కువే అన్నట్లుగా ఉంది. ఎవరిని అడిగిన నో స్టాట్ అంటూ ఒక తెల్ల పేపర్ మీద రాసి సిలిండర్లు పెట్టె గేటుకి తగిలించి వినియోగదారులకు గమనించాలని సూచిక తప్పితే అస్సలు వంట గ్యాస్ కొరత ఎందుకు ఏమిటి అనేది అంతులేని ప్రశ్నార్థకంగా మిగిలింది.వాంకిడి మండల కేంద్రంలో వారం రోజులుగా హెచ్ పీ గ్యాస్ సిలిండర్ల కొరతతో నిరుపేద వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సకాలంలో సిలిండర్లు అందడం లేదని వాపోతున్నారు. దీంతో అవస్థలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కోసమని ప్రతిరోజూ వస్తే సిబ్బంది కనీసం తలుపులు తెరవడం లేదని,సిలిండర్లు మాత్రం బ్లాక్ అమ్ముతున్నారని వినియోగదారులు ఆరోపించారు.ఈ సమస్యపై తక్షణమే అధికారులు స్పందించి సకాలంలో గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.గ్యాస్ సిలిండర్ కొరతతో ఒక్కసారిగా సామాన్యుడి గుండె ఆగినంత పనవుతుందని వినియోగదారులు అంటున్నారు. ఈ కొరతతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు తప్పని తిప్పలని తెలిపారు. మరోపక్క నిత్యావసర సరుకుల ధరలు సైతం భగ్గుమంటున్నాయన్నారు. సరుకుల ధరలు పెరిగాయన్నారు. డబ్బులు అధికంగా పెట్టి జేబుల్లో సరుకులు తెచ్చుకునేలా పరిస్థితులు మారాయన్నారు. ఇక వంట గ్యాస్ పరిస్థితి సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. గ్యాస్ సిలిండర్ల కొరతతో సామాన్యుల గుండెలు గుబేలుమంటున్నాయి.




# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.

**జన్నారం,నవంబర్26(ప్రజాజ్యోతి):** ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రధాన రహదారి వెంట విద్యార్థుల తో కలిసి ర్యాలీ నిర్వహించి,మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, వంటి విశిష్ట లక్షణాలను పొందుపరుస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గమ్మ లక్ష్మీనారాయణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సోహైల్ షా, అజ్మత్ ఖాన్,మండల అధ్యక్షుడు దాసరి గణేష్, రఘు ,దిలీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాల లో ప్రజావాణి రద్దు

✦ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణా రాష్ట్రము లో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు– 2025 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించె వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# మందమర్రి పురపాలకంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా.

**మందమర్రి, నవంబర్ 26(ప్రజాజ్యోతి):** బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమిషనర్ తుంగపిండి రాజలింగు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు.అంబేద్కర్ గారి రాజ్యాంగ రచనలోని సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని కమిషనర్ రాజలింగు స్మరించారు. రాజ్యాంగంలో ఉన్న సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.సిబ్బంది రాజ్యాంగ ప్రతిజ్ఞ చదివి రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య బలోపేతం కోసం అందరూ తమ బాధ్యతలు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ. రాణి, జూనియర్ అసిస్టెంట్ ఈ. వసంత్, ఇంచార్జ్ టీఎంసీ ఏ. రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్: నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొమురం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ హాజరై భారత రాజ్యాంగ పీఠిక, ఆర్టికల్ 51(ఏ) పౌరుని ప్రాథమిక విధులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి ప్రాణం అని అన్నారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగం తో పాటు దేశ చట్టాల పైన, పథకాల పైన, ముఖ్యంగా సమాచార హక్కు చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ



కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో జిల్లాలోని ప్రతి గ్రామంలో తమ సొసైటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం మరియు సమాచార హక్కు చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాస్ నాగేష్, కాగజ్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి సముద్రాల దామోదర్, కోశాధికారి మద్దెల సురేష్, స్థానిక మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మందమర్రి ఆంజనేయస్వామి ఆలయ దొంగతనం కేసు చేధించిన పోలీసులు - నిందితుడు రవి అరెస్ట్.

**మందమర్రి, నవంబర్ 26(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీ ప్రసన్నా ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు కేవలం రెండు రోజుల్లో చేధించారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. సీఐ వివరాల ప్రకారం గోలేటి ప్రాంతానికి చెందిన రవి మద్యానికి బానిసై, మద్యం మత్తులోనే ఆలయ హుండీ తాళం పగలగొట్టి సుమారు మూడు వేల రూపాయలను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. ఘటనపై దర్యాప్తు చేపట్టిన పట్టణ ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో కలిసి టోల్‌గేట్ వద్ద రవిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.



# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

✦ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని,



ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావు.. బీసీ లకు, అగ్రవర్ణ పార్టీలకు జరుగుతున్న యుద్ధం

✦ ప్రతి జనరల్ స్థానంలోనూ బీసీలను గెలిపించుకుందాం ✦ టీఆర్పి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ

**మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సర్పంచ్ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, బీసీ లకు, అగ్రవర్ణ పార్టీలకు జరుగుతున్న యుద్ధమని, ప్రతి జనరల్ స్థానంలో బీసీలను గెలిపించుకుందామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ ప్రజలకు ,యువతరానికి పిలుపునిచ్చారు . మంచిర్యాల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తెలంగాణ రాష్ట్రం లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు, అగ్రవర్ణాల నాయకుల పార్టీలకు జరుగుతున్న యుద్ధమని, అన్ని పార్టీలకు సంబంధించిన బీసీలకు అండగా ఉండేది కేవలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ మాత్రమేనని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినప్పటికీ బీసీలు రాజ్యాధికారం సాధించడంలో మూల స్తంభంగా నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న ఉన్నారని స్పష్టం చేశారు. బీసీలను రిజర్వేషన్స్ పేరిట మోసం చేసిన అగ్రవర్ణ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 306 గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బహుజనులు పోటీ చేసి, ఒక్క అగ్రవర్ణ నాయకున్ని కూడా గెలవనివ్వకుండా చేయాలని, అగ్రవర్ణ నాయకులను ఓడగొట్టి బీసీల సత్తా చాటాలని కోరారు. ఇది కేవలం ఎన్నికలు కాదని, బీసీ బిడ్డలకు జరుగుతున్న అన్యాయంపై యుద్ధం అని అన్నారు . ఈ యుద్ధంలో మనం ఆత్మగౌరవంతో, ఓటు అనే ఆయుధంతో అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని అంతం చేయాలని, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 306 స్థానాల్లో బీసీల స్థానాలు పోను మిగిలిన జనరల్ 137 సర్పంచ్ స్థానాల్లో మన బీసీ బిడ్డలు పోటీ చేయాలని, ఏ ఒక్క అగ్రవర్ణ నాయకుడు పోటీ చేసినా, వారిని ఓడ గొట్టేందుకు అక్కడ తెలంగాణ రాజ్యాధికార



పార్టీ పని చేస్తుందని స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 306 స్థానాల్లో పోటీ చేయాలనుకుంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మకు మీ వివరాలు పంపించాలని, అవసరమైతే ఫోన్ చేయాలని తెలిపారు. సర్పంచ్ గా పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు 8008484689 నంబర్ ను సంప్రదించాలని , వచ్చేది బీసీల రాజ్యమే అని ఈ యుద్ధంలో అగ్రవర్ణాలను ఓడగొట్టి బీసీ, బహుజనుల ఐక్యతను చాటాలని కోరారు, అగ్రవర్ణ పార్టీలకు నాయకులకు ప్రజలు రాజకీయ సమాధులు కడతారని ముందుగానే గ్రహించి, ఈ రోజు సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే లక్షల రూపాయలను ఎరగా వేస్తున్నారని అన్నారు. మీ అగ్రవర్ణాల నాయకులకు ఈ ఎన్నికలు చివరి ఎన్నికలని, రానున్న ఎన్నికల్లో కనీసం పోటీ చేసే ఆలోచన కూడా రాకుండా చేస్తామని, బీసీల జోలికొస్తే ఏం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూపిస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా సంవిధాన్ దివస్




**నస్పూర్, నవంబర్,26 ప్రజా జ్యోతి :** భారత రాజ్యంగ దినోత్సవ(సంవిధాన్ దివస్)న్ని మంచిర్యాల పట్టణంలోని నారాయణ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్కూల్ అవరణలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్స్ మనోహర్‌రావు, ప్రదీప్ చంద్రలు, స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవంతిలు హాజరై రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరించారు, ప్రతి విద్యార్థి రాజ్యాంగాన్ని గౌరవించి, కట్టుబడి ఉండాలన్నారు. స్కూల్లో భారత రాజ్యంగ దినోత్సవం ఘనంగా నిర్వహించినందుకు నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకటరమ రెడ్డి, కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్య రావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోనల్ అనాలసిస్ట్ రాజేందర్, వైస్ ప్రిన్సిపల్ సంధ్య, టీచర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో శాంతి, భద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యం: డీసీపీ భాస్కర్.



**లక్షెట్టిపేట, నవంబర్ 26(ప్రజాజ్యోతి):** ఎన్నికల విధుల్లో శాంతి, భద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హల్ లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ ఆధ్వర్యంలో మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడం, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తగిన భద్రతా బందోబస్తు ఏర్పాటు, సున్నిత,అత్యంత సున్నిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి నిఘా పెంపు విషయాలను చర్చించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వస్తువులపై అవగాహన, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలకు రాకపోకలు ఏర్పాటు, మహిళా, వృద్ధుల, దివ్యాంగుల భద్రతపై ప్రత్యేక దృష్టి, ఫ్లాగ్ మార్చ్‌లు, ప్రత్యేక తనిఖీ లు నిర్వహించి ప్రజల్లో భరోసా కల్పించడం, ప్రజలను, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే మద్యం, డబ్బు పంపిణీ, బహుమతుల పంపిణీ, చీరలు, వస్తువులు పంపిణీ, బెదిరింపులు, దాడులు, గొడవలకు తదితరుల చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే అరికట్టడంపై అవగాహన కల్పించారు. అన్ని ప్రభుత్వం శాఖల సమన్వయంగా పని చేయడం, అభ్యర్థులు, ప్రతినిధులు, ఫిర్యాదు దారులతో నిష్పాక్షికంగా వ్యవహరించడం, సోషల్ మీడియా మానిటరింగ్ ద్వారా తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను గుర్తించి శాంతిభద్రతల భంగం కలగకుండా, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. దఅంతేకాకుండా ఏ అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి మద్దతు ఇచ్చినట్టు కనిపించే విధంగా ప్రవర్తించడం, పోలింగ్ ప్రక్రియను ప్రభావితం చేసేలా వాగ్దానాలు, హెచ్చరికలు, సూచనలు చేయడం, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాక్షికత ఉన్నట్లు ప్రవర్తించడం, అభ్యర్థులు లేదా ఏజెంట్లకు వ్యక్తిగత సహాయం లేదా ప్రత్యేక అవకాశం కల్పించడం, ఓటర్లను భయపెట్టడం, పోలింగ్ కేంద్రాల వద్ద ఇబ్బందులు కల్పించడం, ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను నిర్లక్ష్యం చేయడం, విధులకు హాజరుకాకపోవడం, ఆలస్యంగా రావడం, లోప భూయిష్టంగా పని చేయడం, విధుల్లో ఉన్న సమయంలో రాజకీయ చర్చలు, వ్యాఖ్యలు, సూచనలు చేయడం వంటి పనులు చేయకూడదని పోలీస్ సిబ్బందికి తెలిపారు.

## శ్యామ్ నాయక్ నివాసంలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 26: ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని శ్యామ్ నాయక్ నివాసంలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించబడింది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మరియు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన వేడుకలో అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యం.డి. నిజాం, ఇరుకుల మంగ, గాజుల జక్కన్న, గద్దల సత్యనారాయణ, ఇగూరపు సంతోష్, బాలు, సిడాం తిరుపతి, వెంకటేష్, ఉప్రే విజయ్, అలాగే రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్ మరియు ఇతరులు పాల్గొన్నారు.






## జిఎం కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం..

**మందమర్రి, నవంబర్ 26(ప్రజాజ్యోతి):** మందమర్రి భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిఎం ఎన్.రాధాకృష్ణ కార్యాలయంలోని సిబ్బందితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతు భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు హృదయం వంటిదని అన్నారు. ప్రతి భారత పౌరుడు అనుసరించాల్సిన ప్రాథమిక విలువలు, హక్కులు, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన ప్రగాఢ పరిజ్ఞానం, దూరదృష్టి, సమానత్వ భావజాలం నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తి అని అన్నారు. రాజ్యాంగం అందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగి తమ విధుల్లో పారదర్శకత, నిజాయితీ, సమానత్వం వంటి రాజ్యాంగ విలువలను పాటించడం అత్యంత అవసరం అని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కార్యరూపంలో పెట్టినప్పుడే సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరింత బలపడతాయి అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలోని హక్కులను కాపాడుకోవడం తోపాటు, తమ పై ఉన్న బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జిఎం జి.ఎల్ .ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ రవి, డీ.జీ.ఎం పర్సనల్ సి. హెచ్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా ఈ అండ్ ఎం భగవతీ జ, ఎఫ్ అండ్ ఏ, డి జి ఎం, ప్రసాద్, ఐ.ఈ.డి (ఎస్.సి) కిరణ్ కుమార్, ఎస్టేట్ అధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పి.ఓ శంకర్, ఫిట్ సెక్రటరీ గీతిక సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలి

**✦ మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

**మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ):** రాన్నున స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పిలుపు నిచ్చారు . మాజీ ఎమ్మెల్యే బుధవారం రాత్రి మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ హాజీపూర్ మండల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలను చేశారు . బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ కూడా పాల్గొన్నారు . దివాకర్ రావు మాట్లాడుతూ, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని, ఎన్నికల్లో వ్యూహాలను దిశా నిర్దేశం చేసి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయ్యిందని, ప్రభుత్వ వైఫల్యం ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు .



## అధికార దాహంతో కండువా మార్పులు" సిద్ధాంతానికి విలువలేని నేతలు!

**మంచిర్యాలరూరల్ నవంబర్26(ప్రజాజ్యోతి):** రాష్ట్ర రాజకీయాల్లో పదవుల పిచ్చి పెరిగిపోవడంతో కొంతమంది బడా నాయకులు అధికారంలో ఉన్న పార్టీ దిశగా తరలి వెళ్లడం పరిపాటిగా మారింది. ప్రజాసేవ, సిద్ధాంతం, నిబద్ధత,గద్దె ఎటు ఉంటే అటు పరిగెత్తేలా పార్టీ కండువాలు మార్చుకోవడం ఇప్పుడు తెర మీదే కాకుండా తెరవెనుక నడిచే రాజకీయ ఆటగా మారిపోయింది.ఒక పార్టీ బలం పెరగడానికి నేలమీద పరుగులు తీసిన కార్యకర్తలు సంవత్సరాల తరబడి కష్టపడినావారికి గుర్తింపు రాకపోగా,నిన్న వరకూ ప్రత్యర్థి పార్టీలో ఉన్నవారే ఒక్కరోజులో రంగులు మార్చి కీలక స్థానాలు దక్కించుకోవడం కార్యకర్తల్లో తీవ్ర ఆవేదన రేకెత్తిస్తోంది.సిద్ధాంతం కోసం జీవితం అంకితం చేసిన వారికి మాత్రం 'మీరు పనిచేయండి%ఔ% పదవులు మాకే!"అన్నట్లుగా నాయకుల రాజకీయ ప్రయాణం నడుస్తోందని గుదిగుచ్చిన అసంతృప్తి వెల్లువెత్తుతోంది"పార్టీకి అండగా నిలిచిన,ఎన్నికల సమయంలో ఇంటింటి తిరిగి ప్రచారం చేసిన, ఇబ్బందులు పడిన వారు చివరికి "కార్యకర్తలుగానే" మిగిలిపోగా, కేవలం అధికారం కోసం పార్టీకి వచ్చినవారికి కీలక అవకాశాలు వరుసగా దక్కడం ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నార్థకంగా మారుస్తోందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.సిద్ధాంతాలు, నిబద్ధత, పార్టీ పట్ల విశ్వాసం విలువ కోల్పోతున్న ఈ రాజకీయ పరిస్థితుల్లో, పార్టీలో కృషి చేసిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలని,అధికార ఆశతో రంగులు మారే నేతలను కట్టడి చేయాలని కార్యకర్తలు రాష్ట్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రస్తుత సమయంలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికార,విపక్ష పార్టీల నుండి నాయకులు పెద్ద సంఖ్యలో కండువాలు మార్చుకునే ఆస్కారం ఉంది.కండువాలు మార్చుకొని రంగులు మార్చే ఊసరవెల్లి నాయకుల వలన మొదటి నుండి పార్టీని నమ్ముకొని కొనసాగుతున్న కార్యకర్తలు నష్టపోతారని నమ్మలేని నిజం.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు మరియు జిల్లా అటవీ శాఖ కార్యాలయాలో

**సిర్పూర్ (టి) నవంబర్ 26, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయం లో జామా ఉర్దూ ఫౌండేషన్ అధ్య క్షులు రెహేమాన్ జామా సెక్రెటరీ రియాజాత్ అలీతో కలసి జిల్లా లోని అన్ని కార్యాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుప త్రులు మరియు అటవీశాఖ కార్యాలయాల స్ సూచిక బోర్డులను ఉర్దూభాషలు నమోదు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం జామా ఉర్దూ ఫౌండే షన్ అధ్యక్షులు అబ్దుల్ రెహేమాన్ జామా మాట్లాడుతూ! జిల్లాలోని అన్ని కార్యాలయాలో ఉర్దూ భాషలో కార్యాలయాల్లోసూచిక బోర్డులు లేక ఏ కార్యాలయమొ తెలువక మైనార్టీ ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. కాబట్టి ఉర్దూ మధ్యమం చదివిన జిల్లా మైనార్టీ ముస్లింలకు తెలుగు చదవడం రాక కార్యాలయాలు ఎక్కడ ఉన్నాయో అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు.తెలుగు చదవడం రాని ఉర్దూ మీడియం చదివిన ముస్లిం మైనార్టీలకు కార్యాలయలు ఎక్కడ ఉన్నాయో ఎక్కడికి వెళ్లాలో తెలువని పరిస్థి తి నెలకొందని అన్నారు. అందు వల్ల తెలుగు తోపాటు ఉర్దూ భాష లో కూడా కార్యాలయ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు అదేవిధంగా జిల్లా లోని అన్ని అటవీ శాఖ కార్యాల యాల పేర్ల సూచిక ఫైన్ సైన్ బోర్డులనుఉర్దూభాషలో నమోదు చేయించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం సమర్పించామని జామా ఉర్దూ ఫౌండేషన రెహేమాన్ జామా,సెక్రెటరీ రియాజాత్ అలీ తెలిపారు.

## భారీ ప్లెక్సీల తొలగింపు- అధికారుల చర్యలు వేగవంతం

**జైపూర్: నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో జైపూర్ మండలంలో అధికారులు వేగవంతంగా చర్యలు చేపట్టారు,ఇందారం రామారావు పేట సమీపంలో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలను శుక్రవారం మండల ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావు,ఆధ్వర్యంలో తొలగించారు.రాజకీయ ప్రచారానికి ఉపయోగిస్తున్న ఫ్లెక్సీలు, బ్యానర్లు ఎన్నికల ఆచరణ నియమావళికి విరుద్ధమని గుర్తించిన అధికారులు వెంటనే వాటిని తొలగిస్తూ చర్యలు తీసుకున్నారు.ప్రజాస్థలాలు, రహదారి పక్కన అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కూడా పరిశీలించి తొలగిస్తున్నట్లు అధికారులు




తెలిపారు.ఎన్నికల కాలంలో ఎలాంటి నియమావళి ఉల్లంఘనలకు తావు ఇవ్వబోమని, అవసరమైతే మరిన్ని తనిఖీలు నిర్వహిస్తామని మండల అధికారులు స్పష్టం చేశారు.

## లేబర్ కోడ్ల అమలు గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ ప్రజా జ్యోతి:** కేంద్ర బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడానికి నవంబర్ 21న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీన్ని వెంటనే రద్దు చేయాలని, కార్మిక హక్కులను పునరుద్ధరించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్, కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారని, కార్పొరేట్ లాభాలను పెంపొందించడానికి చట్టాలను మారుస్తోందని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెలిశాల క్రిష్ణమాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే దేశవ్యాప్తంగా ఉద్యమాలను నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శంకర్, పద్మ జిల్లా నాయకులు స్వరూప్, అమృత, టేకం ప్రభాకర్, ఇతర నేతలు పాల్గొన్నారు.






## ఎమ్మెల్సీని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఆత్మ చైర్మన్

**ఆత్మ చైర్మన్ తాళ్లపల్లి రామారావు, డైరెక్టర్లు**

**కాగజ్ నగర్ రూరల్: నవంబర్26 (ప్రజా జ్యోతి) :** కాగజ్‌నగర్ పట్టణంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో తాజాగా ఆత్మ చైర్మన్‌గా నియమితులైన తాళ్లపల్లి రామారావు డైరెక్టర్లతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ నూతనంగా నియమితులైన ఆత్మ చైర్మన్ మరియు డైరెక్టర్లకు శాలువాలతో సన్మానం చేశారు. ఆత్మ చైర్మన్ తాళ్లపల్లి రామారావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రైతులకు న్యాయం చేకూరేలా, వ్యవసాయ రంగం అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా కృషి చేస్తాను అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో నిబంధనలకు విరుద్ధంగా వంట గ్యాస్ దుర్వినియోగం

వాంకిడి లో ఎచ్ పీ గ్యాస్ కొరతతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నా విషయం విదితమే... గతంలో సెప్టెంబర్18 పలు పత్రికలలో వాంకిడి మండల హెూటల్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వినియోగిస్తున్న రాయితీ సిలిండర్లను పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్



అధికారులు గతంలో రాజ్‌కుమార్, శ్రీనివాస్ తెలిపారు.వాంకిడి మండల కేంద్రంలోని తెలంగాణ హెూటల్, నేచర్ టీ స్టాల్, రి యాజుద్దీన్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్, ఫ్రెండ్స్ విల్లా ఫాస్ట్ ఫుడ్ సెంటర్, పాడ్యావర్చా చాహా టీ స్టా ల్‌లో తనిఖీలు చేపట్టి గృహ వినియోగ రాయితీ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామని గతంలో పేర్కొన్నారు.

## పులి దాడిలో ఆవు మృతి.

**జన్నారం,నవంబర్26(ప్రజాజ్యోతి) :** జన్నారం డివిజన్ ఇంధనపెల్లి బీట్ లో బుధవారం రోజున ఒక ఆవును పులి చంపినట్లు ఎఫ్ డి ఓ రామ్మోహన్ ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు.ఇంధనపెల్లి గ్రామంలోని మామిడి తోటలో పులి దాడిలో ఒక ఆవు మృతి చెందిందని అటవీశాఖ అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా,అక్కడికి వెళ్లిన అటవీశాఖ అధికారులు పులి అడుగులు,ఆవును చంపిన విధానాన్ని చూసిన అటవీశాఖ అధికారులు పులిదాడిలోనే ఆవు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒక్కరు, ఇద్దరు కలిసి తిరగవద్దని,పశు కాపరులు అడవిలోకి వెళ్ళవద్దని ,ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికా వద్దని, ఒకవేళ పులి గురించి ఏదైనా సమాచారం ఉంటే అటవీశాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. వేట కోసం కరెంటు వైర్లు, ఉచ్చులు,ఉర్లు పెడితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పులి దాడిలో మృతి చెందిన ఆవు యొక్క యజమానికి నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు.



## అభివృద్ధి చెందాలంటే నూతనంగా ఆలోచించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 26 ప్రజా జ్యోతి:** ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే నూతనంగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అధికారులు, పాఠశాల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ రంగం రోజురోజుకి అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో నూతన ఆలోచనల ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి అంచెలంచెలుగా జరుగుతుందని, విద్యార్థులను సాంకేతికత వైపుగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం అంతా ఆధునిక సాంకేతికతవైపు నడుస్తుందని, విద్యార్థులు సైన్స్ లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని, నిరుత్సాహపడకుండా ఏకాగ్రతతో అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం దేశానికి గర్వకారణం

**....జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్**

**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 26 ప్రజా జ్యోతి:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం ప్రజల జీవనానికి మార్గదర్శకమని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు అయిన న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే రాజ్యాంగం ముందు మాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 26, ప్రజా జ్యోతి:** 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు -కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయాలని, పోర్టల్ లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా తెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల జియో కోఆర్డినేటర్స్, మ్యాప్ వివరాలు టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు అయిన వెలుతురు, ర్యాంపు, త్రాగునీరు, వెబ్ కాస్టింగ్, సి సి కెమెరాలు, సామాగ్రి ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పంపిణీ కేంద్రాలు మండల కేంద్రాలలోని ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, వీడియో సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ లను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను కౌంటింగ్ కు 3




రోజుల ముందుగా సిద్ధం చేయాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదనపు డి జి పి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగదు సీజ్ చేసే సమయంలో అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సీజ్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలలోని 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలలోని 114 సర్పంచ్, 996 వార్డు సభ్యుల స్థానాలకు, 3వ విడతలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలోని 102 సర్పంచ్, 868 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోతారు

**మంచిర్యాల ,26,నవంబర్ (ప్రజాజ్యోతి ) : ఐ**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలిసిందే అని దీని కారణంగా దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, ప్రధానంగా కార్మికులు సమ్మె చేసే హక్కు కోల్పోతారని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అన్నారు . కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 29 కార్మిక చట్టాల బదులు 4 లేబర్ కోడ్ లుగా మార్చుడాన్ని నిరసిస్తూ సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించారు . అనంతరం జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు జట్టి శంకర్రావు, సిఐటియు ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి లు హాజరయ్యారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూద్, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చుడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లు అమలవడం వలన కార్మికులు దశాబ్దాల కాలం నుంఛి ప్రాణ త్యాగాలు చేసే పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను మారుస్తూ కార్మికులకు అందవలసిన మౌలిక సదుపాయాలు సౌకర్యాలు పోతాయని, పెట్టుబడిదారులకు అనుకూలంగా 12 గంటల పని దినాలను అమలు చేసే యోచనలో కేంద్ర



ప్రభుత్వం ఈ కోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు . దీనివల్ల గ్రాట్యూటీ చట్టం, బోనస్ చట్టం, అలవెన్స్, వర్క్మమన్ కాంపెన్సేషన్ వంటి అనేక హక్కులు కోల్పోతారని కాబట్టి నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి 29 పాత చట్టాలనే కొనసాగించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉద్రుక్తం చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కందికట్ల వీరభద్రయ్య, బాజీ సైదా, కొట్టే కిషన్ రావు, మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, ఐ ఎన్ టి యు సి గ రిగే స్వామి, కలవైన శ్యామ్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, సిఐటియు శ్రీనివాస్, బానేష్ ,వెంకటేష్, రమేష్, టీబీజీకేఎస్ బండి రమేష్, సత్తయ్య, మహిపాల్ రెడ్డి, పొగాకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలను ప్రశాంతం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 26 , ( ప్రజాజ్యోతి ).** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిపాలన తీసుకున్న ఏర్పాట్లు, అనుసరించాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతం, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 3 దశలలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, భద్రతా చర్యలు, పోలింగ్ సామగ్రి పంపిణీ వంటి ప్రతీ అంశాన్ని మండల వారీగా సమీక్షిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సూచనలు అందించినట్లు వెల్లడించిన కలెక్టర్, ఎన్నికల సంబంధిత ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖతో సమన్వయం పెంచి తగిన భద్రతా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించడంలో ఎలాంటి రాజీ ఉండదని, ఉల్లంఘనలు గమనించిన వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశం లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఎఎస్పీ అవినాష్ కుమార్, డి పి ఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న గుట్టను ముదిరాజులకే కేటాయించాలి




**నిర్మల్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని భీమన్న గుట్ట భూ ఆక్రమణలకు గురవుతుందని జిల్లాలోని ముదిరాజులు ఆర్డీవో కార్యాలయం ముందర సేవ్ భీమన్న గుట్ట అని శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బుధవారం రోజు ముదిరాజులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ సమీపంలో గల దాదాపు 63 ఎకరాల భీమన్న గుట్ట ప్రాంత%శీ% భూ ఆక్రమణాలకు గురవుతుందని పేర్కొన్నారు. కొన్ని వందల సంవత్సరాలుగా కొలుస్తున్న ముదిరాజుల ఆరాధ్య దైవం భీమన్న దేవుడికి కొలిచే ప్రాంతం, పండ్ల తోటల పెంపకంతో తమ జీవనాధారంగా ఉన్న భీమన్నగుట్ట ప్రాంత%శీ% భూ కబ్జా గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హైకోర్టు ఉత్తర్వుల ద్వారా ముదిరాజ్ కులస్తులకు కొన్ని ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారులకు పాలకులకు విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడంతో కొందరు వ్యక్తులు భూ కబ్జాలు చేశారని ఆరోపించారు. ముదిరాజులకు కేటాయించిన కొన్ని ఎకరాల భీమన్నగుట్ట స్థలాన్ని తమకు కేటాయించాలని అధికారులకు కోరారు. అధికారులు పట్టించుకోకపోవడంతో విమల గుట్ట ప్రాంతాన్ని భూకబ్జా చేస్తున్నారని అన్నారు. తమకు కేటాయించిన భూమిని ముదిరాజులకు ఇప్పించాలని జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నామని అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని జిల్లా ముదిరాజులు అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు, జిల్లాలోని ముదిరాజులు, మహిళలు పాల్గొన్నారు.

# పెడింగ్ లో ఉన్న బిల్లులు,వేతనాలు విడుదల చేయాలి

**నిర్మల్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలో ఈరోజు మధ్యాహ్న భోజన%శీ% పథకం,కార్మికుల ఏడు నెలల నుండి పెడింగ్ లో ఉన్న బిల్లులు,వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. సీఐటీయూ అధ్యక్షురాలు గంగామణి మాట్లాడుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం మరియు మెస్ చార్జీలు, కోడిగ్రుడ్ల బిల్లులు, గత ప్రభుత్వం లో చేపట్టిన ఆల్పాహారం బిల్లులు తక్షణమే చెల్లించాలని మరియు రాగిజావ కు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం తో అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలియడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మధ్యాహ్న భోజన కార్మికుల కు నెలకు 10,000/- రూపాయలు ఇస్తానన్న వేతనం వెంటనే అమలు చేయాలని ఇతర డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ అధ్యక్షురాలు గోదావరి,జిల్లా కార్యదర్శి రాధా, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కోశాధికారి వందన, నాయకులు సునీత, లత,బుచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షుడు పాటిల్ భీమ్రావు

**బోథ్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** సొనాలమండల కేంద్రంలోని 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బీసీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భీమ్రావు పాటిల్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బుధవారం పేర్కొన్నారు. అలాగే రాజ్యాంగాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచన రాజ్యాంగ వ్యతిరేక పార్టీలు మానుకోవాలని, తెలిపారు. ముఖ్యంగా లౌకిక భారతదేశంలో అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తిన వారికి రావలసిన వాటా వారికి దక్కాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు గాజుల పోతన్న, లోలపు పోశెట్టి, రిటైర్డ్ ఆర్మీ ఇర్ల సాయన్న , మైనార్టీ నాయకులు మహిమూద్, తదితరులు పాల్గొన్నారు..

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించండి

## టి ఎస్ యుటి ఎఫ్ జిల్లా శాఖ ప్రధానికి మెయిల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , నవంబర్ 26 ,( ప్రజాజ్యోతి ):** ఇన్ సర్వీస్ సీనియర్ ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ ( టెట్ ) నుండి మినహాయింపు కోరుతూ మరియు వారి రక్షణకు పార్లమెంటులో చట్టం చేయాలని టీఎస్ యుటిఎఫ్ నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపడం జరిగింది . ఈ సందర్భంగా ఉపాధ్యాయుల టెట్‌పై సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్న దానిపై సమీక్ష కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని టీఎస్ యుటిఎఫ్ నిర్మల్ జిల్లా శాఖ ఆవేదన వ్యక్తం చేసింది. సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామని భరోసా కూడా ఇవ్వడం లేదన్నారు. ఎన్సీటీఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. గత 15 సంవత్సరాలుగా టెట్ ఆలోచన రాయాలని ఆలోచన డీఎస్సీ పరీక్ష రాసి ప్రతిభ ద్వారా ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష రాయాలను సరికాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునిస్తూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి శంకర్ పెంట అశోక్ కోశాధికారి కురుమే నాగయ్య ఉపాధ్యక్షులు రాజేశ్వర్ కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ సిహెచ్ గోవర్ధన్ రావు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చందుల వీరేష్ జిల్లా నాయకులు బి మనోహర్ రాథోడ్ గణపతి తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై రాజకీయ పార్టీలతో సమన్వయం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 26 ,( ప్రజాజ్యోతి ).: జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న ఏర్పాట్లపై రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల నాయకులతో ఆమె సమీక్షా సమావేశంలో నిర్వహించారు ప్రజాస్వామ్య పండుగలా జరిగే ఈ ఎన్నికలను విజయవంతం చేయడం అందరి బాధ్యతగా కలెక్టర్ పేర్కొన్నారు. నేటి నుంచి ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని, పంచాయతీ ఎన్నికలు మొత్తం మూడు దశల్లో 18 మండలాల్లో జరగనున్నాయని తెలిపారు. ఎంసీసీ అమలు కోసం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనుమతుల మంజూరు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఎం సి సి ఉల్లంఘనపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం పంపిణీ, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా వ్యవస్థ బలోపేతం, గ్రామ స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసేందుకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ల నుంచి లెక్కింపువరకు ప్రతి దశలో పారదర్శక విధానాలు అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో సమస్యలు తలెత్తకుండా ముందుగానే చర్యలు చేపట్టాలని పార్టీ నాయకులూ సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ విలువను కాపాడే బాధ్యత అందరిపైనా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిపాలన, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేస్తే పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తవుతాయని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, డి పి ఓ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సిరికొండ రమేష్, గంద్రత్ రమేష్, ఎంఐఎం మజర్, గాజుల రవి, పోశెట్టి, హైదర్, ఎన్నికల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపూర్ పాత తాలూకాలో నేటినుంచి నామినేషన్లు షురూ

ఖానాపూర్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి ) : ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెం కడం పెంబి దస్తురాబాద్ మండలాల్లో నేడు గురువారం నుంచి సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలకు నామినేషన్లు షురూ కానున్నాయి ఈ మేరకు మండల స్థాయి అధికారులైన ఎమ్మార్వో ఎంపీడీవోలు జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత ఎన్నికల అధికారులతో ప్రత్యేక సమావేశ చాలు నిర్వహించుకున్నారు ఎన్నికల నేపథ్యంలో ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనూ మండల రెవెన్యూ కార్యాలయంలోనూ ప్రత్యేక సమావేశాలు జరుపుకొని ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులకు సూచించి నామినేషన్ స్వీకరించే కేంద్రాలను ఏర్పాటు కు కసరత్తు జరిగింది మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనే కాకుండా సంబంధిత నాలుగైదు గ్రామ పంచాయతీలకు కలిపి ఒక కేంద్రంగా ఏర్పాటు చేసి నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించా నున్నారని తెలిసింది ఏది ఏమైనా స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగడంతో పల్లె ప్రాంతాల్లో సర్పంచ్ వార్డు సభ్యుల పదవుల పట్ల చర్చలు జరుపుతూ పోటీతోపాటు ఆయా యువజన కుల సంఘాల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని నాయకుని ఎన్నిక చేసే దిశలో ప్రజలు మునిగిపోయారు పార్టీల కచ్చితంగా గుర్తులు కాకుండా నేరుగా ఎన్నికలు కావడం వల్ల ముఖ్యంగా స్థానిక కులాల మద్దతుతో పాటు పార్టీ సింపతిని ఆసరా చేసుకొని గెలిచే దిశలో గత వారం క్రితం నుండే చర్చలు చిన్నచిన్న విందు వినోదాలు చేసుకొని పార్టీలు సూచించిన వ్యక్తుల్లో సైతం పోటీతత్వం లేకుండా సమన్వయంగా మెలిగేందుకు కుల సంఘాలు పావులు కలుపుతున్నాయి

# ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమం

**-విద్యార్థులకు బాల్యం నుంచే చట్టసభల పై అవగాహనల కల్పన**

**-ప్రజాస్వామ్యంలో ఎన్నిక"ల" విధానం**

**-రాజ్యాంగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలపడం**

**-ప్రాథమిక దశ నుంచి ప్రతి విషయంపై పరిశీలింప చేయడం**

**-యు టర్న్ పాఠశాల ప్రిన్సిపల్ అల్లం సాయి కృష్ణ**

బోథ్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి): బోథ్ మండలంలోని యూటర్న్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాక్ పార్లమెంట్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చట్ట సభలలో ఉండే విధంగా వివిధ రాజకీయ నాయకుల ఎంపీ, ఎమ్మెల్యే ల వలె మాట్లాడుతూ పలు ప్రశ్నలను సంధించారు. పలువురు విద్యార్థులు చట్టసభలలో ఉండే విధంగా పలు పాత్రలను పోషించి ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అల్లం సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు చట్టసభల గురించి అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజాస్వామ్యం ఎన్నిక విధానం, శాసన సభలలో రాజకీయ పార్టీల నాయకుల ప్రశ్నించే విధానాల గురించి విద్యార్థుల చేత చేయించడం వల్ల కొంతమేర అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం పాఠశాల ఎన్నికలను నిర్వహించారు. నలుగురు పోటీ పడగా ఇద్దరూ జంగిటి హితేష్, శనిగారం శ్రీహిత, పాఠశాల నాయకులుగా ఎన్నికయ్యారు.తదానంతరం ఉపాధ్యాయులు ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు






# ఆదివాసి విద్యార్థికి లక్ష రూపాయల ఆర్థిక సాయం

ఉదారత చాటుకున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ఖానాపూర్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి) పేద ఆదివాసి విద్యార్థినికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసి ఉదారతను చాటుకున్న నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్. దివంగత ఆదివాసీ నేత ఉయిక సంజీవ్ కుమార్తెకి ఎంబీబీఎస్ లో సీటు లభించింది ఉద్యమకారుల పిల్లలు ఉన్నత స్థానాలకు చేరాలని, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యమకారుడు ఆదివాసి బిడ్డ సంజీవ్ పేరు నిలబెట్టాలని ఆయన విద్యార్థిని కోరారు

# రాజ్యాంగం దేశ ప్రజల భవిష్యత్తు




బోథ్, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని కరత్వాడ గ్రామంలో గల జీడీపల్లె ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బిక్కు గంగయ్య మాట్లాడుతూ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగం అందించిన గొప్ప విషయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క జీవికి హక్కులను ప్రసాదించిన ఘనత రాజ్యాంగం దేనని తెలిపారు. అంతేకాకుండా పంచభూతాలకు సైతం రక్షణను భారత రత్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్క దేశ పౌరుడు రాజ్యాంగం పట్ల విధేయత పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సమ్రీన్ సుల్తానా, రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు ఎఫ్ ఎ.మండాడి రాము తదితరులు పాల్గొన్నారు

# జాం గురుకుల పాఠశాల లో ఘనంగా భారత రాజ్యంగా దివస్



సారంగాపూర్, నవంబర్ 26.ప్రజా జ్యోతి: పీఎం శ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాం లో స్పోర్ట్స్ మీట్ నిర్వహణ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో విద్యార్థినిలు రాజ్యాంగ దినోత్సవ గురించి వివరించారు.పీఎం శ్రీ కార్యక్రమాలలో భాగంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించేందుకు ఆదేశాలు రావడం తో పాఠశాల స్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించరు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కోకో ,కబడ్డీ, వాలీబాల్, షాట్ పుట్, లాంగ్ జంప్, రన్నింగ్ లలో పాల్గొని వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్నారు. గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ బి సంగీత, కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోండి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 25, (ప్రజా జ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను మహిళలు సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పిలుపు నిచ్చారు. మంగళ వారం ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహా యక సంఘాల (ఎస్ ఎచ్ జీ) మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో అదన పు కలెక్టర్లు శ్యామలాదేవి, రా జేశ్వర్‌లతో కలిసి ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ, మహిళ లను వ్యాపారాల వైపు దారి తీసి కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నదని తెలిపారు. జిల్లాకు కేటాయిం చిన 3.03 కోట్లు విలువైన రు ణాలకు ముఖ్య మంత్రికి ధన్య వాదాలు తెలిపారు. రుణాల ను వ్యక్తిగత అవసరాల కోసం కాకుండా వ్యాపారం కోసం వినియోగించాలని సంఘాలకు సూచించారు. ఎస్ ఎచ్ జీ ల ను దత్తత తీసుకుని వ్యాపారా భివృద్ధికి మార్గనిర్దేశం చేస్తానని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లా డుతూ, కుటుంబం, సమాజం అభివృద్ధి మహిళ ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుందని



పేర్కొ న్నారు. ఎస్ ఎచ్ జి మహిళ లు బస్సులు, పెట్రోల్ పంపులు వంటి రంగాల్లో కూడా యజ మానులు అయ్యే అవకాశాల ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిం దని తెలిపారు.మహిళలు ప్రతి రంగంలో రాణించాలని, పొదు పు అలవాటు పెంపొందించు కోవాలని అదనపు కలెక్టర్ రా జేశ్వర్ సూచించారు. అనంత రం ఎమ్మెల్యే, అధికారులు కలి సి 3.03 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను మహి ళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంపీడీవో వంశీ కృష్ణ, మహిళా సంఘాల స భ్యులు, తదితరులు పాల్గొ న్నారు.

# రౌడీలపై ఉక్కుపాదం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 26,( ప్రజా జ్యోతి): జిల్లా ప్రజలకు ప్రశాంత వాతా వరణం శాంతిభద్రతల సమ స్యలు తలెత్తకుండా రక్షించడం పోలీసుల బాధ్యతగా అర్ధరాత్రి ఆకస్మికంగా రౌడీ షీటర్ల ను జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ ఆకస్మిక తనిఖీ చేపట్టా రు.మంగళవారం అర్ధరాత్రి 11 గంటల నుండి 1 గంటల వర కు ఆదిలాబాద్ పట్టణంలోని ప్రధాన కూడళ్లను, పుర వీధు లను సందర్శిస్తూ, ప్రజలకు స మస్యలు తెచ్చే రౌడీషీటర్ల, స స్పెక్ట్ షీటర్ లను తనిఖీ చేశా రు. రౌడీలను, సస్పెక్ట్ లను పరిశీలించి వారి నేరచరిత్ర ప్ర స్తుత, జీవనశైలి, ఉపాధి పరి స్థితులు, సామాజిక వ్యవహార ధోరణులపై ఆరా తీశారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. సన్మార్గం లో ప్రయాణించాలని, తిరిగి నే రాలు చేయాలనే ఆలోచన వస్తే జైలు తప్పదని హెచ్చరించారు. పట్టణంలోని మహాలక్ష్మి వడ, శాంతినగర్, ఎస్సీ కాలనీ లో గల రౌడీషీటర్ ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించి, వారిని తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధం గా పట్టణంలో సంచరిస్తున్న వా రిని తనిఖీ చేసి మద్యం సేవిం చి వాహనాలను నడుపుతున్న వారి వాహనాలను జప్తు చేశా రు. అర్ధరాత్రి రోడ్లపై తిరిగే వారి ని కట్టడి చేయాలన్నారు. రాత్రి సమయాలలో పోలీసు సిబ్బం ది పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి బుద్ధి చెబుతాం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 26, (ప్రజా జ్యోతి): తలమడుగు మండలం సుం కిడి గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని బుధవా రం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ దర్శించుకున్నారు. అనంత రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ బీసీ లను కాంగ్రెస్ పార్టీ నమ్మక ద్రోహం చేసిందని, 42% రిజర్వేషన్లు కల్పిస్తామని తెలి పి కొన్ని మండలాల్లో ఒక్క సీ టు కూడా బిసి క్యాటగిరీ వారి కి కల్పించలేదని మండి పడ్డా రు.



గతంలో ఉన్న 22% పాత రిజర్వేషన్లు కూడా తీసేయడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిసిల పట్ల ప్రేమ లేదని కేవలం రాజకీయ పబ్బం గడప దానికే బిసి లకు 42% రిజర్వే షన్లు కల్పిస్తామని నమ్మబలి కారని అన్నారు. ఈ పంచాయ తీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి గట్టి గుణపాఠం చెప్పాలని కో రారు.

# సాత్నాల మండలం లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

అదిలాబాద్ టౌన్ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి ): అదిలాబాద్ జిల్లా కొత్తగా ఏర్పడిన సాత్నాల మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం మండల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సాత్నాల మండలం లోని రామయి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు అస్తక్ సుభాష్ మాట్లాడుతూ నేడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత



దేశానికి అందించిన రాజ్యాంగం ఈ రోజు అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా మరియు మహిళలకు విద్య , ఉద్యోగాలు, రిజర్వేషన్ కల్పించడం వలన సముచిత న్యాయం జరిగే విధంగా రాజ్యాంగం రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి నాయకులు గంగన్న, అల్చేట్టి సంజీవ్, మహేందర్, రాజేశ్వర్, తారు, సోమన్న, భూమన్న తదితరులు పాల్గొన్నారు .



# భాదనకుర్తి గ్రామంలోపోలీసుల అవగాహన

ఖానాపూర్ నవంబర్ 26( ప్రజా జ్యోతి ) : ప్రభుత్వం స్థానిక సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల నియమావళి ప్రకటించి ఎన్నికల కోడ్ అమలు తేవడం పట్ల నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి గ్రామంలో పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ సిహెచ్ అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధించిన ఎన్నికల కోడ్ను పగడబందిగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా నియమాలను ఉల్లంఘించినట్లయితే చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు శాంతి భద్రతలకు బంగం వాటిల్లకుండా ఎన్నికల్లో పాల్గొని పోలీసులకు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ అజయ్ కుమార్ తో పాటు ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ బాధనకుర్తి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియా వాడకం పై రైతులతో అవగాహన సదస్సు



లక్ష్మణ చాంద, నవంబర్ 26 (ప్రజా జ్యోతి) : మండలంలోని పార్పల్లి గ్రామంలో బుధవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ రైతులకు నానో యూరియా పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంట సాగు పైన రైతులు నానో యూరియా ఎలా వాడాలో రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పంటకి నాలుగు యూరియా బస్తాల కంటే ఎక్కువ వాడరాదని నానో యూరియాని రైతులు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వసంత్ రావు, విస్తీర్ణాధికారి సుస్మిత, గ్రామ వీడీసి సభ్యులు, ఎరువుల డీలర్లు, ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ మేనేజర్ బాల వికాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో ఘనంగా భారత రాజ్యాంగా దివస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26,ప్రజా జ్యోతి: రాజ్యాంగాన్ని అమలుపరిచి76 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా భారత రాజ్యాంగ వేడుకలను మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉపకులాల ఉపాధ్యక్షులు సుంకె ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లనే బహుజనుల జీవితాలుఅభివృద్ధి బాట పట్టాయని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదవి ఎస్సీ ఎస్టీ బీసీల హక్కులకై పోరాడాలని ప్రజా సంఘాలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర 57 ఉపకులాల ఉపాధ్యక్షులు గంధం గంగాధర్ (బేడాబూడిగాజంగం) మాట్లాడు ప్రతి ఒక్కరు చట్టలపై అవగాహనా పెంచుకోవలని, అంబేద్కర్ ఆశయాలు కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.